www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | మంగళవారం 27, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 242 | పేజీలు: 08 | వెల: 5/-

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కలకలం

- బిఆర్ఎస్ మాజీ ఎంపి సంతోష్‌కు సిట్ నోటీసులు

హైదరాబాద్,జనవరి26(వార్త వేదిక సూర్య): సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు.






## అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు

- శుభాంశు శుక్లాకు అశోకచక్ర ప్రదానం

న్యూఢిల్లీ,జనవరి26(వార్త వేదిక సూర్య): అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని అడుగుపెట్టిన తొలి భారతీయుడు గ్రూప్ కెప్టెన్‌శుభాన్షు శుక్లాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత శౌర్య పురస్కారం అశోక చక్రతో గౌరవించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో కెప్టెన్ శుభాన్షు శుక్లాకు ఆమె ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లేందుకు యాక్సియమ్-4 మిషన్ చేపట్టిన సమయంలో గ్రూప్ కెప్టెన్ శు భాన్షు శుక్లా అసాధారణ ధైర్యంతో పాటు ఆయన సంకల్పానికి గౌరవంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్కరించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. 2025 జూన్‌లో 'యాక్సి యమ్-4' మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి శుభాన్షు శుక్లా అడుగుపెట్టారు. దాదాపు 18 రోజుల పాటు ఆయన మిగతా 2లో..





# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్

న్యూఢిల్లీ,జనవరి26(వార్త వేదిక సూర్య): దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన మిగతా 2లో..

## ప్రత్యేక ఆకర్షణగా మోడీ తలపాగా

- ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ
- పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని

న్యూఢిల్లీ,జనవరి26(వార్త వేదిక సూర్య): దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు



ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోడీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, మిగతా 2లో..



## కర్రెగుట్టల్లో పేలిన మందుపాతరలు

- పదిమంది భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలు

ములుగు,జనవరి26(వార్తవేదిక సూర్య): తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు పేలి 10 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కర్రెగుట్టల్లో మావోయిస్టుల కదలిక, ఐఈడీలు అమర్చినట్లు భద్రతా సంస్థలకు విశ్వసనీయ సమాచారం అందడంతో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అనేక ఐఈడీలు ఒకదాని తర్వాత ఒకటి పేలాయి. దీంతో జవాన్లు గాయపడ్డారు. వారిని ఆర్మీ హెలికాప్టర్‌లో రాయ్‌పూర్‌కు తరలించారు. వీరిలో 9 మంది డీఆర్‌జీ, మరొకరు కోబ్రా బెటాలియన్‌కు చెందిన వారు. గాయపడిన భద్రతా సిబ్బందికి ప్రాణాపాయం తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కర్రెగుట్టల్లో హై అలర్ట్ ప్రకటించి కూంబింగ్ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. గతేడాది ఇదే ప్రాంతంలో 21 రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ నిర్వహించిన విషయం తెలిసిందే.

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్




- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్,జనవరి26 (వార్త వేదిక సూర్య): భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో..

## భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

- బంగ్లా వస్త్రవ్యాపారుల డిమాండ్

ఢాకా,(వార్త వేదిక సూర్య): బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్-బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెరపైకి తీసుకువచ్చాయి. ఇప్పటి వరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో ఉన్న డ్యూటీ-ఫ్రీ సౌకర్యం తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు



మిగతా 2లో..

## మేడారాన్ని సందర్శించిన మావోరి తెగ ప్రతినిధులు

### గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన

### కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క



ములుగు,జనవరి26(వార్త వేదిక సూర్య): ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దెల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన 'హాకా' నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను మిగతా 2లో..



## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్

2లో



## దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

- సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి
- గణతంత్ర వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్

2లో

## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర



### అదేబాటలో కాంగ్రెస్ పాలకులు ◆ బిజెపి కార్యాలయంలో జెండా ఎగరేసిన రామచందర్ రావు

హైదరాబాద్,జనవరి26(వార్త వేదిక సూర్య): రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ మిగతా 2లో..

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి
- బిఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు
- కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు




హైదరాబాద్,జనవరి26(వార్త వేదిక సూర్య): స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మిగతా 2లో..

# అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు

(మొదటి పేజీ తరువాయి)

అక్కడే ఉండి అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన కీలక ప్రయోగాలు చేశారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పని చేస్తుందనే అంశాలపై ఆయన వీడియో చిత్రీకరించారు. అలాగే అంతరిక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై సైతం ఆయన అధ్యయనం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)ను సందర్శించిన తొలి భారతీయుడిగావ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా రికార్డుకెక్కారు. భారత్ సొంతంగా చేపట్టబోయే మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు ఎంపికైన మరో వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ రెండో అత్యున్నత శౌర్య పురస్కారం 'కీర్తి చక్ర'ను అందజేశారు.

## మేడారాన్ని సందర్శించిన
# మావోరి తెగ ప్రతినిధులు

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు.



అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దెల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క?సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది. జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్ యూనిట్లలో కార్యకలాపాలు నిలిపేస్తామని దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ వస్త్ర పరిశ్రమలో 12వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన అమ్ముడుపోని నిల్వలు మిగిలిపోయాయని తెలిపారు. 50కి పైగా వస్త్ర పరిశ్రమలు మూసేయడం వల్ల వేలాదిమంది కార్మికులు నిరుద్యోగులుగా మారారన్నారు. మరోవైపు బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ వర్గాల డిమాండ్‌ను అక్కడి వస్త్ర ఎగుమతిదారుల సంఘం వ్యతిరేకిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకున్న నూలుతో పోలిస్తే స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న నూలు ఖరీదైనదని ఎగుమతిదారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ దుస్తుల బ్రాండ్లు, మెరుగైన నాణ్యత విషయాల్లో ప్రపంచ దేశాలు భారత్‌లో ఉత్పత్తి అయ్యే నూలుకు ప్రాముఖ్యత ఇస్తాయన్నారు. ఇప్పుడు భారత్‌కు ఉన్న డ్యూటీ-ఫ్రీ సదుపాయాన్ని నిలిపివేస్తే అక్కడి నుంచి ఎగుమతులు తగ్గుతాయన్నారు. దీనివల్ల ప్రపంచ దుస్తుల మార్కెట్‌లో పోటీని బంగ్లాదేశ్ ఎదుర్కోలేదన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా
# మోడీ తలపాగా

(మొదటి పేజీ తరువాయి)

ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు.

మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు.

2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.



# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు



(మొదటి పేజీ తరువాయి)

పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ



కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.




## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో
# పెరిగిన ఇమేజ్



(మొదటి పేజీ తరువాయి)

26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అదదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి



నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ



హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి


హైదరాబాద్,జనవరి26(వార్త వేదిక సూర్య): స్వాతంత్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్



గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు-మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు.



బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

## ముర్ము, మోడీల సందేశం

న్యూఢిల్లీ,జనవరి26(వార్త వేదిక సూర్య): భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో దేశ ప్రజలకు సందేశమిచ్చారు. 'మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ జీవితం.. ఆనందం, శాంతి, భద్రత, సామరస్యంతో నిండి ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను' అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక సందేశం పోస్ట్ చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికసిత్ భారత్‌ను నిర్మించాలనే మన సమష్టి సంకల్పంలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని అందించాలని ఆకాంక్షించారు మోదీ. గణతంత్ర దినోత్సవం మన స్వేచ్ఛ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు శక్తిమంతమైన చిహ్నమని ప్రధాని తెలిపారు. ఈ పండుగ దేశాన్ని కలిసి నిర్మించాలనే సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు కొత్త శక్తిని, ప్రేరణను ఇస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశవాసులందరికీ అనేకానేక శుభాకాంక్షలు. భారతదేశ గర్వం, కీర్తికి ప్రతీక అయిన ఈ జాతీయ పండుగ.. మీ అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాలి. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సంకల్పం మరింత బలపడాలి' అని ఎక్స్ వేదికగా ప్రధాని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని మోదీ అన్నారు.

## దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ
# పునరంకితం కావాలి

హైదరాబాద్,జనవరి26(వార్త వేదిక సూర్య): దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను దేశంలోనే కాదు.. అంతర్జాతీయ స్థాయిలో సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందని సీపీ సజ్జనార్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా పేట్ల బురుజులోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీపీ.. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు అత్యంత పవిత్రమైనదని, స్వాతంత్య్రం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం వేలాది మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. ఇందుకోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని వివరించారు. పోలీసింగ్‌లో మానవీయ దృక్పథం ఉందన్న ఆయన.. విక్టిమ్, సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్‌తో బాధితులకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేశామని గర్వంగాపేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల కేసుల్లో తక్షణ చర్యలు, 24/7 స్పందన ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని సజ్జనార్ వివరించారు. కేసులు నమోదు చేయడమే కాదు..బాధితులకు న్యాయం అందేవరకూ పోలీసులదే బాధ్యత అని స్పష్టం చేశారు. నేరాల నివారణెళి లక్ష్యంగా విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కఠిన చర్యలు



తీసుకుంటున్నామని, అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ద్వారా రోడ్డుప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని సీపీ తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి చేశామని.. ప్రాణ రక్షణెళి ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు సీపీ. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా, వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలమని, శాంతి భద్రతల పరిరక్షణలో టెక్నాలజీ వినియోగాన్ని పెంచామని చెప్పారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజం సాధ్యమని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువల పట్ల అందరూ నిబద్ధత చూపాలని తెలిపారు. చట్టం అందరికీ సమానమని, న్యాయం అందరి హక్కు అని సజ్జనార్ స్పష్టం చేశారు.






## నూనెముంతల పద్మ సంతోష్‌కి ఉత్తమ వీఓఏ పురస్కారం

**ప్రశంసా పత్రాన్ని అందజేసిన కలక్టర్ హనుమంతరావు**

**సేవలను గుర్తించిన అధికారులకు ధన్యవాదాలు - పద్మ**

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :** మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెంకి చెందిన పద్మ సంతోష్ ఉత్తమ వీఓఏ అవార్డుకు ఎంపికయ్యారు. మహిళా సంఘాలకు ఆమె అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా 77వ గణతంత్ర వేడుకల్లో భాగంగా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పద్మ సంతోష్ను గ్రామస్థులు, మహిళా సంఘాల సభ్యులు అభినందించారు. తన సేవలను గుర్తించిన అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## తాజ్‌పూర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్**

**భువనగిరి, జనవరి 26(వార్త వేదిక వేదిక):** భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు . గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ జాతీయ




జెండా ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలకు , యువతకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంతోమంది అమర వీరుల ప్రాణాలను అర్పిస్తే ఈ స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినోత్సవం సందర్భంగా మనం గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు , గ్రామ పంచాయతీ కార్యదర్శి , గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రముఖులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## ఉత్తమ అవార్డు అందుకున్న గాలయ్య

**రామన్నపేట, జనవరి 26(వార్త వేదిక వేదిక):** రామన్నపేట మండలం తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కే.గాలయ్యకు ఉత్తమ ఉద్యోగ అవార్డును సోమవారం అందుకున్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో సక్రమంగా నిర్వహించి, ప్రజల మన్ననలు పొందిన



ఉద్యోగులకు ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం ఆనవాయితీ వస్తుంది. అయితే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా గాలయ్య ఉత్తమ ఉద్యోగ అవార్డును అందుకున్నారు. దీంతో తహసిల్దార్ లాల్ బహదూర్, నాయబ్ తహశీల్దార్ శైలజ,ఆర్ఐ శోభ, రెవిన్యూ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, జర్నలిస్టులతో పాటు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామన్నపేట, జనవరి 26(వార్త వేదిక వేదిక):**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్లంకి గ్రామపంచాయతీ భవనం వద్ద గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ జాతీయ జండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నూతన వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పౌరులు ప్రజలు పాల్గొన్నారు



# ప్రకృతి సంపద పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఏంఎన్ఎస్

- ఏంఎన్ఎస్ జాతీయ యూత్ అధ్యక్షులు బైరీ అచ్యుత్, జాతీయ కమిటీ సభ్యులు చెక్కర్ల నీలకంఠం
- మూడ నమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్‌లోని రాజ బొల్లారంలో ప్రకృతి దర్శనం,గణతంత్ర దినోత్సవ వేడుకలు
- కుటుంబాలతో పాల్గొన్న ఏం ఎన్ ఎస్ నాయకులు
- ఆటపాటలు, కలిసి భోజనాలు,పలు అంశాలపై చర్చలతో వేడుకల సాగిన కార్యక్రమం
- జాతీయ అధ్యక్షుడు బైరీ నరేష్ సూచనలతో త్వరలో అన్ని జిల్లాలో కార్యక్రమం నిర్వహణ



**మేడ్చల్, జనవరి 26(వార్త వేదిక వేదిక):** ప్రకృతి దర్శనం కార్యక్రమాలతో మానవ సంబంధాలు బలపడి వారిలోని మానసిక ఉల్లాసాన్ని పెంపొదిస్తాయని మూడ నమ్మకాల నిర్మూలన సంఘం (ఎమ్ ఎన్ ఎస్) జాతీయ యూత్ అధ్యక్షులు బైరీ అచ్యుత్ రాజ్,మూడ నమ్మకాల నిర్మూలన సంఘం (ఎమ్ ఎన్ ఎస్) జాతీయ కమిటీ సభ్యులు చెక్కర్ల నీలకంఠం అన్నారు. ఏం ఎన్ ఎస్ ఫౌండర్,జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బైరీ నరేష్ ఆదేశాల మేరకు హైదారాబాద్ మహా నగరంలోని మేడ్చల్ జిల్లాలో ఉన్న రాజ బొల్లారం ప్రాంతం లోని ప్రకృతి ప్రదేశం వద్ద ఏం ఎన్ ఎస్ ప్రకృతి దర్శనం, గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని ఏం ఎన్ ఎస్ మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అచ్యుత్ రాజ్, చెక్కర్ల నీలకంఠం సంయుక్తంగా మాట్లాడుతూ ప్రభుత్వాల నగరాల విస్తరణ కార్యక్రమం మంచిదే అయినప్పటికీ దానీ పేరుతో ప్రకృతి సహజ సిద్ధ వనరులైన చెట్లు,గుట్టలు, చెరువులు,సరస్సులు,అడవులను అక్రమిస్తూ వాటిని ధ్వంసం చేయడం భవిష్యత్ లో మానవ మనుగడకి మంచిది కాదని అన్నారు. ప్రకృతి సంపదను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు.ఏం ఎన్ ఎస్ ఆద్వర్యంలో ప్రకృతి సందర్శన కార్యక్రమాలు గతంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో నిర్వహించామని ఇప్పుడు మేడ్చల్ జిల్లాలో నిర్వహించడం ఛాల సంతోషంగా ఉందని అన్నారు.రానున్న రోజుల్లో ప్రతి జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించ బోతున్నమని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ మూడ నమ్మకాల వలన ప్రజలు ఇబ్బంది పడినా ఏం ఎన్ ఎస్ తమ దైన శైలిలో అక్కడికి చేరుకొని ప్రజలకు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ప్రజలంత సైన్సు వైపు నడుస్తూ మూడ నమ్మకాలను నమ్మొద్దని సూచించారు. ఈ ప్రకృతి దర్శనం కార్యక్రమంలో సభ్యులు,అలాగే కుటుంబాలతో కూడా పాల్గొనీ అందరు కలిసి ప్రకృతి సందర్శన, సాంస్కృతిక పుట్టినరోజు వేడుకలు,స్విమ్మింగ్ చేయడం,కలిసి భోజనం చేయడం, ఆటలు, పాటలు పాడడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. చిన్న పిల్లలకు ఇల్లు నిర్మించడం వంటి కొన్ని ప్రాజెక్ట్ వర్క్ ఇవ్వగ వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు కూడా అందజేశారు. ఉదయం 9 గంటలకు మొదలైన ఈ కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. హైదరాబాద్, గ్రేటర్ హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి ,రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుల, ప్రధాన కార్యదర్శుల యూత్ టీం ఆధ్వర్యలో జరిగిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు భూమిగారి చంద్రశేఖర్,యూత్ నాయకులు మన్నే ప్రశాంత్, నర్సింగ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు పొలమూరు రాజు, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎదుల నాగరాజు,జాతీయ యూత్ ప్రధాన కార్యదర్శి గోమాస సందీప్ ,మన్నే చరణ్, భూమిగారి అశ్వినీ, చక్కర్ల దీప, జ్యోతి, గాయత్రి,లక్ష్మీ ప్రసాద్, ప్రేమ కుమార్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# పాటిమాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టం మైక్ సెట్ బాక్సులు అందజేత..

**మోత్కూరు: జనవరి 26 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ, గణతంత్ర దినోత్సవాల వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆ పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం నర్మద దంపతులు 40 వేల రూపాయలు విలువ చేసే సౌండ్ సిస్టం మైక్ సెట్ బాక్సులు ఉన్నత పాఠశాలకు ప్రధానం చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకున్నానని చదువును ఆచరించిన పాఠశాల అభివృద్ధిలో భాగంగా తాను ఏదో పాఠశాలకు సహాయం చేయాలని సహృదయంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

తాను ప్రస్తుతం యు ఎస్ ఏ. ఉంటున్నానని ఎక్కడున్నా పాఠశాల అభివృద్ధికై తన శక్తి మేరకు అన్ని విధాలుగా సహకరిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అధ్యక్షతన స్థానిక సర్పంచ్ రమ విజయ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వనం శాంతి కుమార్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవేల్లి ప్రవీణ్ కుమార్, ఏ ఏ పీ సి చైర్మన్ కురిమేటి అనిత, ఉప సర్పంచ్ దండబోయిన సత్తయ్య, స్కోప్ సంస్థ



ప్రతినిధి కురిమేటి యాదయ్య, మాతృదేవోభవ సంస్థ అధ్యక్షులు కురిమేటి నవీన్, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయుని బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బూడిద అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ బూడిద ప్రవీణ్ పాఠశాలలు నిర్వహించిన విద్యార్థులు ఆట పోటీల బహుమతులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ న్యాయ కళాశాల - ఎల్ బి నగర్**

**ఎల్ బి నగర్, జనవరి 26, (వార్త వేదిక సూర్య):** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా న్యాయ కళాశాల 77వ గణతంత్ర దినోత్సవాన్ని గొప్ప ఉత్సాహంతో మరియు దేశభక్తితో జరుపుకుంది. వి.వి. లక్ష్మీనారాయణ, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఒ మాజీ జాయింట్ డైరెక్టర్ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

తమ ఉపన్యాసంతో పిల్లలకు న్యాయ వాదులుగా ఏ విధంగా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలో కూలంకషంగా చెప్పి వారిలో ఉత్సాహాన్ని నింపడం జరిగింది. అలాగే తెలంగాణ హైకోర్టు న్యాయవాది ఉదయ్ కాంత్ కంపల్లి తమ ఉపన్యాసంతో న్యాయవాది వృత్తిపై ఎంతో గౌరవాన్ని పెంపొందించుకునే విధంగా పిల్లలకు మార్గ నిర్దేశకత్వాన్ని చేయడం జరిగింది. శ్రీమతి



కె. నిర్మల రంగారెడ్డి స్టేట్ ఆఫీసర్ శ్రీమతి ఎన్. రజిని, ఓజి-ఎఎ ఆఫీసర్, శ్రీమతి వి. లక్ష్మాంజలి దేవి, జోన్ ఎఎ అధికారి శ్రీమతి డాక్టర్ సిహెచ్. మానస, ప్రిన్సిపాల్ పి. కవిత, వైస్ ప్రిన్సిపల్. అందరూ రాజ్యాంగం పట్ల నిబద్ధతను మరియు పౌరుల యొక్క బాధ్యతను వారి విధులను గుర్తు చేయడం జరిగింది.


జాతీయ జెండాను ఆవిష్కరించడంతో వేడుక ప్రారంభమైంది, తరువాత మార్చ్ పాస్ట్ మరియు సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. కాలేజీ న్యాయ పరీక్షలలో అగ్రస్థానంలో నిలిచిన వారికి మరియు రంగోలి విజేతలకు పతకాలు మరియు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను హైలైట్ చేసింది మరియు జాతీయ గౌరవాన్ని జరుపుకుంది.

కళాశాల పరిపాలన అతిథులకు కృతజ్ఞతలు తెలిపింది మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విద్యార్థులు మరియు అధ్యాపకుల కృషిని అభినందించింది.



# ఆలేరు ఎవరెస్ట్ హై స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా అక్షరాభ్యాసం

**ఆలేరు, జనవరి 26(వార్త వేదిక వేదిక):** గణతంత్ర దినోత్సవం (జనవరి 26) రోజున విద్యారంభం లేదా అక్షరాభ్యాసం చేయడం నిజంగా చాలా ప్రత్యేకమైన మరియు ప్రేరణాత్మకమైన చర్య ఆలేరు ఎవరెస్ట్ హై స్కూల్ ప్రిన్సిపాల్



అనిత బాయ్ అన్నారు. పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అక్షరా అభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రోజు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తేదీ, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, విద్యా హక్కు వంటి మూల విలువలు బలపడిన దినం.దేశభక్తి, గణతంత్ర ఆశయాలతో పిల్లల విద్యా ప్రారంభం కలిపి చేయడం వల్ల బాలురకి చిన్నతనం నుంచే దేశపట్ల గౌరవం, బాధ్యతాభావం పెరుగుతుంది.చాలా మంది తల్లిదండ్రులు ఈ రోజునే తమ పిల్లల్ని స్కూల్‌లో చేర్చి, "అక్షరాలు" (విద్య) ద్వారా దేశానికి ఉపయోగకరమైన పౌరులుగా తీర్చిదిద్దాలని భావిస్తారు.అక్షరాభ్యాసం లేదా విద్యారంభం విధానం ఒక చిన్న పిల్లవాడికి విద్యారంభం చేసే సాంప్రదాయ ఆచారం!అమ్మ లేదా టీచర్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవం (జనవరి 26) రోజున,.. దేశభక్తితో కలిపి విద్యారంభం చేయడం చాలా స్పెషల్!

**అక్షరాభ్యాసం అంటే ఏమిటి?**

హిందూ సంప్రదాయంలో పిల్లలు 3-5 సంవత్సరాల వయసులో మొదటిసారి అక్షరాలు (సాధారణంగా "ఓం" లేదా "అ" అక్షరం) రాయడం/చదవడం నేర్చుకునే ఆచారం. ఇది సరస్వతి దేవి ఆశీస్సులతో జరుగుతుంది.. టీచర్ పిల్లలని చేతిలు పట్టి రాయిస్తారు. ఇలాంటి ఈవెంట్‌నీ ఎవరెస్ట్ హై స్కూల్ నిర్వహించడం పిల్లల కుటుంబలకు సంతోషకరమైన క్షణం అని అన్నారు.

గణతంత్ర దినోత్సవం రోజున ఇలా విద్యారంభం చేయడం చాలా అద్భుతమైన ఆలోచన! చిన్నారులు, భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.

# గుండాల పోలీస్ స్టేషన్‌లో రిపబ్లిక్ డే వేడుకలు

**మోత్కూరు: (గుండాల) జనవరి 26 (వార్త వేదిక సూర్య):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గుండాల పోలీస్ స్టేషన్ లో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ తేజంరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో హక్కులను విధులను, గుర్తు చేస్తూ ప్రజల భద్రత శాంతిభద్రత పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం సేవలను అందిస్తుందని తెలిపారు. న్యాయం భద్రత కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఎల్ బి నగర్ పలు డివిజన్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, జనవరి 26(వార్త వేదిక సూర్య):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో గౌరవ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజక వర్గంలోని పలు డివిజన్లలో ఘనంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను అందించిందని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వేడుకల అనంతరం దేశ స్వాతంత్ర్యం మరియు గణతంత్ర సాధనకు ప్రాణత్యాగం చేసిన మహనీయులకు ఘన నివాళులు అర్పించారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## జెండా ఆవిష్కరించిన పల్లెర్ల సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్

**ఆత్మకూరు (ఎం), జనవరి 26(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు, సోలిపురం మల్లారెడ్డి, పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి మచ్చేందర్, ఉప సర్పంచ్ కానుకుంట్ల సారయ్య,వార్డుసభ్యులు,అఖిలపక్షం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డోన్ బోస్కో హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామన్నపేట: జనవరి 26 (వార్తా వేదిక సూర్య):**
రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డోన్ బోస్కో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ పీజీవి చిట్టిబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



విద్యార్థులు ఆటపాటలతో, దేశభక్తితో చేసిన నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఏడి పి జనార్దన్ రావు, స్కూల్ టీచర్స్ అనిల్ కుమార్, నవీన్ కుమార్, సయ్యద్ ఖదీర్ ,హీన, విజయలక్ష్మి, హిరన్మయి, మత్స్యగిరి, సుజాత, శ్రీకాంత్ ,జోజప్ప, సునీత, వెంకట్ కాంబ్లే, మహాలక్ష్మి, సుమ, జువేరియా, మాధవి, విజయ్ కుమార్, శ్రీలత, అశ్విని ,రేష్మ , వెంకన్న, లింగ స్వామి, శ్రీరామ్, నర్సయ్య,లక్ష్మి, సబిత, అండాలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షర హైస్కూల్‌లో ఘనంగా జెండా ఆవిష్కరణ

**దంతాలపల్లి, జనవరి 26(వార్త వేదిక సూర్య):**
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి లోని అక్షర హైస్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. జెండా ఆవిష్కర్ణ అనతరనీ స్కూల్ కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ సింగారపు యాగయ్య మట్లాడుతు భారత





రాజ్యాంగనీ ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, స్వేచ్ఛ గురించి పిల్లలకు వివరించడనీ జరిగింది. ఈ కార్యక్రమము లో వైస్ ప్రిన్సిపల్ తిరునగరి శ్రీధర్, స్కూల్ కోఆర్డినేటర్ సింగారపు భవాని, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు ఫాల్గోన్నారు.

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

**మోత్కూరు, జనవరి 26 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని ముశిపట్ల గ్రామంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ ఆలయ కమిటీ నూతన అధ్యక్షులు మడిగే శేఖర్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి అధ్యక్షులుగా మడిగే శేఖర్, ఉపాధ్యక్షులుగా బుశిపాక రమేష్, కోశాధికారిగా వెలిమినేటి నవీన్ కుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కేమిడి సైదులు , బుశిపాక పరుష



రాములు, గనగాని నర్సింహ్మ, మిర్యాల వెంకన్న, బుశిపాక నరేష్, బిలకంటి శివశంకర్, దోడ నాగరాజు, ఎన్నికైనట్లు అధ్యక్షులు శేఖర్ తెలిపారు. ఈ కమిటీ మూడేళ్ల పాటు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నోముల అంజయ్య పంచాయతీ కార్యదర్శి కొల్లూరి యాదగిరి, గ్రామస్తులు తండ సత్తయ్య, పైల యాదిరెడ్డి, మెరుగు యాదగిరి వెంకట్ రెడ్డి, రాజు,బుశిపాక మారయ్య, నేర్లకంటే శ్రీను, కెమిడి మల్లేష్ పాల్గొన్నారు.



## 10 లక్షలు సొంత నిధులతో వాటర్ ట్యాంక్, స్వర్గలోక వాహనం విరాళం

**మహేశ్వర సర్పంచ్ తండ్రి అంజయ్య జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్**

**పేద ప్రజల కోసం స్వర్గలోక వాహనం విరాళంగా అందజేసిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

**మహేశ్వరం, జనవరి 26 (వార్తా వేదిక సూర్య):**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మునగపాటి నవీన్ సర్పంచ్ మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న మునగపాటి ప్రవీణ్ మునుగపాటి ప్రసాద్ 10లక్షల సొంతనిధులతో మా తండ్రి మునగపాటి అంజయ్య జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్, అంత్యక్రియలలో నిరుపేదలకు చేదోడుగా ఉండే విధంగా స్వర్గలోక వాహనం విరాళంగా ఇవ్వడం జరిగిందని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ తెలిపారు. సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమైన లక్ష్యం అని సర్పంచ్ నవీన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, శ్రీ శివగంగ ఆలయ చైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్, మాజీ పిఎస్సీ ఎస్ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, నాయకులు కర్రోళ చంద్రయ్య ముదిరాజ్,సత్తార్, మాజీ శివగంగా చైర్మన్లు కాకి కుమార్ ముదిరాజ్, నిమ్మగూడెం సుధీర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఆదిల్ అలీ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వర్ణఖంటి సుభాష్, దత్తు నాయక్, ఫరీద్,ఏపూరి రాజు, బంగారి గల్ల లాజర్, కటికల పరమేష్ మిద్దింటి యాదగిరి, అల్లే శ్రీశైలం, కట్నం పర్వతాలు, జటావత్ హనుమంతు, కృష్ణ,మిద్దింటి బాలరాజ్,తెల్జరి శ్రీశైలం, గుర్రం బిక్షపతి, పూజారి శ్యామ్ పంతులు పంచాయతీ కార్యదర్శి ఎస్ సుజాత గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వలిగొండ: జనవరి 26(వార్తా వేదిక సూర్య):**
వలిగొండ పట్టణ కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగ ఫలంగా సిద్ధించిన స్వాతంత్ర భారత దేశంలో జనవరి 26 1950న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా ఈ పండుగను నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రతి ఒక్కరూ పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ఉండి రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జి.దశరథ, మండల అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ వి.యుగంధర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి, ఆర్ఐ ఐలాపురం నాగేష్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, సిపిఎం మండల



కార్యదర్శి సిర్పంగి స్వామి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల యాదగిరి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఎల్లంకి మహేష్, సుద్దాల సాయికుమార్, ప్రెస్ క్లబ్ సభ్యులు కూచిమల్ల నాగేష్, రెబ్బ కుమారస్వామి,బల్గురీ వెంకటరెడ్డి,మార్క భగవంత, నీలం నరేందర్,దేశపాక కృష్ణస్వామి, బోడిగె సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం గ్రామ పంచాయతీలో జాతీయ జెండా ఎగురవేసిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

**మహేశ్వరం, జనవరి 26, (వార్త వేదిక సూర్య):**
రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ను మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే భాగ్యం కల్పించిన మహేశ్వరం గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, శ్రీ శివగంగ ఆలయ చైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్, మాజీ పిఎస్సీ ఎస్ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, నాయకులు కర్రోళ చంద్రయ్య ముదిరాజ్, సత్తార్, మాజీ శివగంగా చైర్మన్లు కాకి కుమార్ ముదిరాజ్, నిమ్మగూడెం సుధీర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఆదిల్ అలీ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వర్ణఖంటి సుభాష్, దత్తు నాయక్, ఫరీద్ ఏపూరి రాజు, బంగారి గల్ల లాజర్, కటికల పరమేష్, మిద్దింటి యాదగిరి, అల్లే శ్రీశైలం,కట్నం పర్వతాలు, జటావత్ హనుమంతు,



కృష్ణ,మిద్దింటి బాలరాజ్,తెల్జరి శ్రీశైలం, గుర్రం బిక్షపతి, పూజారి శ్యామ్ పంతులు పంచాయతీ కార్యదర్శి ఎస్ సుజాత గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 1,10,233/- ఆర్థిక సాయం అందజేత..

**మోత్కూరు, జనవరి 26 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ'కి చెందిన వెల్డింగ్ దుకాణం



నడుపుకొని జీవనం సాగించే ఇంజమూరి బాలరాజు 20 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు చిన్నారులైన ముగ్గురు కుమారులు ఉన్నారు. నిరుపేద కుటుంబమైన బాలరాజు కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక వెల్డింగ్ వర్క్స్ ,ట్రాక్టర్ మెకానిక్, ఆటోమొబై ల్ ఓనర్స్ అసోసియేషన్ నిర్వాహకులు, ఆయన స్నేహితులు రూ. 1,10,233 ఆర్థిక సాయాన్ని గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు ఆ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో బాధిత కుటుంబానికి అందజేసినట్లు ఆ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్ప వెంకట్ రెడ్డి, కార్యదర్శి తిరుమల్ రెడ్డి కోశాధికారి ఏ.శోభన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆ అసోసియేషన్ కమిటీ సభ్యులు గంగాధర్, లింగాలజైపాల్ రెడ్డి, ముప్ప మల్లారెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, టీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**భువనగిరి, జనవరి 26(వార్త వేదిక వేదిక):**
భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సతయ్య, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎస్. శ్రవణ కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్ అడ్వకేట్‌తో పాటు బార్ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు మరియు కోర్టు సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం రాజ్యాంగ విలువలు, దేశ సమైక్యత, స్వేచ్ఛ మరియు న్యాయ వ్యవస్థ ప్రాధాన్యతపై ప్రసంగాలు నిర్వహించబడ్డాయి.

గణతంత్ర దినోత్సవం దేశ ప్రజలందరిలో దేశభక్తిని, రాజ్యాంగ పట్ల గౌరవాన్ని పెంపొందించే గొప్ప పర్వదినమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా మరియు క్రమశిక్షణతో విజయవంతంగా ముగిసింది.






## జిల్లా కోర్టులో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**(యాదాద్ర భువనగిరి బ్యూరో) జనవరి 26 (వార్త వేదిక సూర్య):**
భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరు గౌరవించాలని, పాటించాలని, ప్రతీ పౌరుడు రాజ్యాంగ బద్దుడై ఉండాలని తెలియచేసారు. ఆ తదుపరి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు వి వి గౌడ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యాక్రమములో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యామ్ సుందర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతి రావు, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి వి గౌడ్, కార్యదర్శి డా. బోల్లేపల్లి కుమార్ మరియు సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, ప్రభుత్వ న్యాయవాదులు పాల్గొన్నారు. కార్యక్రమములో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో రోడ్ సురక్ష అభియాన్, బాల్య వివాహల నిషేధంపై నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సర్టిఫికెట్స్ అందచేసారు.



## దుబ్బాకలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ

**దుబ్బాక, జనవరి 26(వార్త వేదిక వేదిక):**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుబ్బాక గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకంతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. మూడు రంగుల జెండాతో దుబ్బాక గ్రామం పండగ వాతావరణం సంతరించుకుంది. 100 మీటర్ల పొడవు గల జాతీయ పతాకాన్ని విద్యార్థులు,యువకులు, గ్రామ



ప్రజలు పట్టుకొని ప్రధాన రోడ్డు వెంట ప్రదర్శనగా వెళ్లి వార్డుల వెంట జాతీయ పతాకాల ఆవిష్కరణ చేయడం జరిగింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశభక్తిని యువత విద్యార్థులు పెంపొందించుకొని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో గ్రామ సర్పంచ్ గట్టు నరసింహ, ఉప సర్పంచ్ గుండాల రమేష్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష పార్టీల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి

**-ముగ్గుల పోటీలో గెలిచిన మహిళలకు బహుమతులు అందజేత**

**ఆత్మకూరు (ఎం), జనవరి 26(వార్త వేదిక వేదిక):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా వైఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా



ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో 121 మంది పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి మహిళలను శాలువ కప్పి సన్మానించారు. గెలుపొందిన మహిళలకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,అఖిలపక్షం నాయకులు,మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన మత్స్యశాఖ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాట వెంకటేష్

**ఆత్మకూరు (ఎం), జనవరి 26(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మత్స్యశాఖ,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాట వెంకటేష్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి దండు ప్రసన్న ,జినుకల నరసింహ, దండు గోపాల్,దండు రాజు,కిష్టయ్య,



వెంకటేష్, కోట వెంకన్న,లింగయ్య,ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బౌద్ధనగర్ డివిజన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, జనవరి 26(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ మిల్క్ బూత్, బౌద్ధనగర్ పార్క్, వారాసిగూడ చౌరస్తా, పలు ప్రాంతాల్లో సోమవారం ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వాలను గౌరవించాలని మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, పాకసాయి, కలీం, కుమార్, మల్లేష్, వినోద్, బాబా, భరద్వాజ్, అనసూయ, లత, ఫరీదా, సుమలత, సుజాత, రేణుక, మంజుల, గీత, బాబిత, నందిత, సుకుమారి తదితరులు పాల్గొన్నారు



## జై భీమ్ సేన ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వలిగొండ, జనవరి 26 (వార్తా వేదిక సూర్య):**
వలిగొండ మండల కేంద్రంలోని గోపరాజు పల్లి గ్రామంలో జై భీమ్ సేన ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జై భీమ్ సేన అధ్యక్షులు వలమల్ల రత్నయ్య జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్లు కట్ట సుప్రజ, సంగిశెట్టి సంతోష, నీలం నరేష్ ,జాయింట్ సెక్రెటరీ సంగిశెట్టి రమేష్ ,సంగిశెట్టి ప్రభాకర్, సంగిశెట్టి కిష్టయ్య,రావుల ధర్మయ్య నీలం రాములు, సంగిశెట్టి మాణిక్య రావు, కట్ట మల్లేశం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు.


**మోత్కూరు, జనవరి 26 (వార్తా వేదిక సూర్య):**
77వ, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు మోత్కూరు పోరపాలక సంఘ కార్యాలయం వద్ద జాతీయ జెండాను మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ ఎగుర వేశారు. తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దార్ పి జ్యోతి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో బాలాజీ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్. హెచ్.ఓ.




సి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ కార్యాలయం వద్ద రవిచంద్ర రెడ్డి, గ్రంథాలయం వద్ద గ్రంధా పాలకుడు బాబుచారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు గీత కార్మికుల సంఘం వద్ద ఆ సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య , ఆర్యవైశ్య కార్యాలయం వద్ద ఆ సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్లపల్లి సోమయ్య,, పద్మశాలి సంఘం వద్ద ఆ సంఘం పట్టణ అధ్యక్షులు పోచం బిక్షపతి, మున్సిపల్ ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద నూతన ఎన్నికైన కొంతమంది సర్పంచులు,మరి కొన్ని చోట్ల పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండాలను ఆవిష్కరణలు చేశారు.

## వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**మోత్కూరు, జనవరి 26 (వార్తా వేదిక సూర్య):**
77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కేంద్రంలోని బారాస కార్యాలయం ఆ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, భాజపా కార్యాలయం వద్ద ఆ పార్టీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి టిడిపి పక్షాన జ్యోతి రావు పూలే చౌరస్తా



వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆ పార్టీ మండల అధ్యక్షులు దామరోజు సత్యనారాయణ సిపిఐ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ఆవిష్కరించారు.

# 12వ బెటాలియన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నల్లగొండ,జనవరి 26(వార్త వేదిక వేదిక):**
12వ బెటాలియన్ అన్నేపర్తిలో ఘనతంత్ర దినోత్సవాన్ని కమాం డెంట్ కె వీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కమాం డెంట్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజల పట్ల సకృత బావంతో మెలగాలని విదినిర్వహణలో తోటి ఉద్యోగస్థులతో సక్రమంగా విధులు నిర్వహిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 26 ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26 న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26 న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతి అమలులోకి తీసుకురావటం జరిగింది. సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారని అన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన వారికి అతిఉత్కృష్ట పథకాలు, ఉత్కృష్ట, పథకాలు,





ఉత్తమ సేవా, ప్రశంసా పత్రాలు అంధించటం జరిగింది. అనంతరం సిబ్బంధికి మిటాయిలు పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టంట్ కమాండెంట్ సి హెచ్ ఆంజనేయ రెడ్డి, నర్సింగ్ వెంకన్న, ఏవో అతిక్ ఉర్ రహమాన్, మెడికల్ ఆఫీసర్ ఆర్ షర్మిలా ధేవి,ఆర్ ఐ లు, ఆర్ ఎస్సై లు, మినిస్టోరీయల్ స్టాఫ్ పోలీస్ సిబ్బంది హోంగార్డు , ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లపూరాజుపల్లిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### - పాఠశాలకు గ్యాస్ స్టవ్ విరాళం అందజేసిన సర్పంచ్

**నాంపల్లి, జనవరి 26(వార్త వేదిక వేదిక):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం లో మల్లపూరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు స్థానిక అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు.

**విద్యార్థుల కష్టాలను తీర్చిన సర్పంచ్**

ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తమ సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండటానికి కట్టెల పొయ్యి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుసుకున్న సర్పంచ్, తక్షణమే స్పందించి తన సొంత ఖర్చుతో పాఠశాలకు గ్యాస్ పొయ్యి మరియు సిలిండర్‌ను విరాళంగా అందజేశారు. సర్పంచ్ చేసిన ఈ కార్యానికి గ్రామస్తులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.
అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు





సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం, ఉపసర్పంచ్ గజ్జెల యాదగిరి రెడ్డి గారు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యా వసతుల కల్పనలో చొరవ చూపుతున్నందుకు గాను పాఠశాల ఉపాధ్యాయ బృందం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాంపల్లిలో గాంధీజీ విద్యాసంస్థలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**నాంపల్లి, జనవరి 26:(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ మరియు గాంధీజీ ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

**జాతీయ జెండా ఆవిష్కరణ:** పాఠశాల ఆవరణలో డాక్టర్ కోడి శ్రీనివాసులు గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత రాజ్యాంగ గొప్పతనాన్ని, మహనీయుల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు.

కనువిందు చేసిన భారీ ర్యాలీ ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన 200 మీటర్ల భారీ జాతీయ జెండా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశభక్తి నినాదాలతో హోరెత్తిస్తూ నాంపల్లి



పురవీధుల్లో నిర్వహించిన ఈ ర్యాలీ స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపింది జెండా పట్టుకుని కిలోమీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు క్రమశిక్షణతో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు.

**అధ్యక్షుల సందేశం:**

"భావి భారత పౌరులైన విద్యార్థులు దేశం పట్ల భక్తిని, గౌరవాన్ని కలిగి ఉండాలి. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా విస్మరించకూడదు" అని డాక్టర్ కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం గాంధీజీ విద్యా సంస్థలు ఎల్లప్పుడూ కృషి చేస్తాయని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్ సామల వెంకటేశం, చిలుకూరి రామేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గీత కార్మికులకు వృత్తి పెన్షన్ 5000/- రూపాయలు ఇవ్వాలి

### గీతపనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య డిమాండ్

**మోత్కూరు, జనవరి 26 (వార్తా వేదిక సూర్య):**
గీత కార్మికులకు వృత్తి పెన్షన్ నెలకు 5000 రూపాయలు ఇవ్వాలని గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
సోమవారం నాడు ఈ మేరకు గీతా పనివారల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ ను ఆ సంఘం నాయకులతో కలిసి స్థానిక గీత పారిశ్రామిక కార్యాలయం వద్ద క్యాలెండర్ లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గీత కార్మికులు తాటి చెట్టుపై నుండి గాయాలపాలైన గీత కార్మికులకు జిల్లాకు రావాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియా బిల్లులను వెంటనే చెల్లించాలని, గీత కార్మికుల కుటుంబంలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అదేవిధంగా వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బీసు సత్తయ్య, గీతా పనివారల సంఘం మండల అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, జిల్లా, మండల నాయకులు అన్నెపు వెంకట్, బీసు యాదగిరి , మల్లెబోయిన నరేందర్ , బైరుబిక్షం, దప్పిటి రమేష్, బుర్ర ఉప్పలయ్య, మోదెళ్ల యాకు, బుర్ర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# లింగోటం గ్రామంలో ఘనంగా జెండా ఆవిష్కరణ

### - సర్పంచ్ విజిత ప్రభాకర్ రెడ్డి

**నాంపల్లి, జనవరి 26(వార్త వేదిక వేదిక):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అన్నిపాక నాగేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**గ్రామ సమైక్యతకు నిదర్శనం**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలను గౌరవిస్తూ, యువత గ్రామ అభివృద్ధిలో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవకు అంకితం కావాలని యువతకు పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, బుషిపాక దశరథ, దుబ్బ సతీష్, దుబ్బ అనిల్, బుషిపాక శ్రీను, దుబ్బ బన్నీ, దుబ్బ శ్రీరాములు, కురుపాటి మహేష్, దుబ్బ జగదీష్, కొమ్ము



రామస్వామి, దుబ్బ నాగేష్, మేడిపల్లి ప్రవీణ్,గ్రామ పెద్దలు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం భారత్ మాతా కీ జై, బాబాసాహెబ్ అంబేద్కర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.




## విజేతలకు బహుమతులు...

**మోత్కూరు, జనవరి 26 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని పాలడుగు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల క్రీడలు నిర్వహించారు. .ఈ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దడిపెల్లి సైదులు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాలు

### -కెహెచ్ఆర్ ఫౌండేషన్ సహకారంతో బహుమతుల అందజేత

**ఆత్మకూరు (ఎం), జనవరి 26 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర



నాయకులు,కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో నిర్వహించిన సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు, ఉపసర్పంచ్ మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, సర్పంచ్ బీసు ధనలక్ష్మి, చందర్ గౌడ్, ఎంఈఓ మహాదేవా రెడ్డి, యువజన మండలి సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## పద్మశాలి పురంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పద్మ జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక ఆవిష్కరణ**

**దేశభక్తి చాటుకున్న గ్రామస్తులు మరియు యువత**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 26 (వార్త వేదిక సూర్య):**
దేశ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటుతున్న వేళ, పద్మశాలి పురం గ్రామంలో పద్మ జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దేశభక్తి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పద్మ జ్యోతి యువజన సంఘం ప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో గ్రామం మార్మోగింది. భారత రాజ్యాంగ అమల్లోకి వచ్చిన ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ యువత నివాళులర్పించారు. పద్మ జ్యోతి యువజన సంఘం సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "నేటి యువత కేవలం చదువు, ఉద్యోగాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యత కలిగి ఉండాలి. గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటూ దేశ పురోగతికి తోడ్పడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మ జ్యోతి యువజన సంఘం నాయకులు, సభ్యులు, అంగన్వాడి సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## సీతాఫాల్మండి డివిజన్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, జనవరి 26(వార్త వేదిక సూర్య):**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీతాఫలమండి డివిజన్ పరిధిలోనీ నాగులూరి పార్క్,బీదల బస్తీ, టి.అర్.టి క్వాటర్స్,వారసిగూడ,మహ్మద్ గూడ,ఇందిరానగర్, మధురానగర్, ఉప్పర్ బస్తీ,పలు సంఘాల ఆహ్వానం మేరకు పలు చోట్ల కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్క



రించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి పునాది అని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి పౌరుడు గౌరవించాలన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి ఒక్కరూ రాజ్యాంగ బద్ధమైన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. సమాజ అభివృద్ధిలో ఐక్యత, క్రమశిక్షణ, దేశభక్తి ఎంతో కీలకమని, యువత విద్యతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 26 (వార్త వేదిక సూర్య):**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ ఎదగడానికి ఎందరో మహానుభావుల త్యాగాలు కారణం. ముఖ్యంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రచించిన గొప్ప రాజ్యాంగమే మన ప్రజాస్వామ్యానికి పునాది. ఆ స్ఫూర్తితోనే రాజేంద్రనగర్



నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు.అనంతరం దేశ పౌరులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని 'భారత్ మాతాకీ జై' నినాదాలతో కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం పండ్ల పంపిణీ చేశారు.





## నేతాజీనగర్ పాఠశాలలో మిన్నంటిన రాజ్యాంగ వేడుకలు

**విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

**దాతల సహకారం అభినందనీయం: స్థానిక నాయకులు**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 26 (వార్త వేదిక సూర్య):**
నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. దేశాభివృద్ధిలో రాజ్యాంగం పోషిస్తున్న పాత్రను, పౌరుల హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థులకు వివరిస్తూ ఈ వేడుకలు కొనసాగాయి.

కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. ప్రమీల జాతీయ జెండాను ఆవిష్కరించి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుంచే రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని, మహనీయుల ఆశయాలను గౌరవించాలని సూచించారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు వివిధ వ్యాస రచన, వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు పాఠశాల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ, ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన సాగుతోందని, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దాతల సహకారం సేకరించి పాఠశాల మౌలిక వసతులను మెరుగుపరచడం అభినంద నీయమని వారు కొనియాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు బి. ప్రమీల, ఉపాధ్యాయులు మమత, మహేశ్వర్, యాదమ్మ, లక్ష్మి సంయుక్తంగా మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి అండగా నిలుస్తున్న దాతలకు, గ్రామ పెద్దలకు మరియు స్థానిక సంస్థల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారం ఉంటే పాఠశాలను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం..

**ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎస్సై రాఘవేంద్ర**

**కాలనీ భద్రత కోసం ముందడుగు: సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నిరుడు శేఖర్ ముదిరాజ్**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 26 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గం, కిస్మత్‌పూర్ డివిజన్ పరిది లోని శ్రీ బాలాజీ నగర్ కాలనీలో ప్రజల భద్రతను దృష్టిలో



ఉంచుకుని కిస్మిత్‌పుర మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను రాజేంద్ర నగర్ సర్కిల్ ఎస్సై శ్రీ రాఘవేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవేంద్ర గారు మాట్లాడుతూ, కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను అరికట్టడంలో పోలీసు శాఖకు ఎంతో సహకారం లభిస్తుందని, ప్రజలు మరింత సురక్షిత వాతావరణంలో జీవించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. నిరుడు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ,



ప్రజల భద్రతే తన ప్రధాన బాధ్యత అని, కాలనీవాసులు నిర్భయంగా జీవించేందుకు అవసరమైన అన్ని చర్యలకు తాను ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ హరికృష్ణ, మహేందర్, రిటైర్డ్ సంఘం అధ్యక్షులు రాంచందర్ రావు, విఠల్, నర్సింగ్ రావు, స్వామి, దామోదర్ రెడ్డి, పవన్ సాయి, బాలరాజు, సందీప్, కృష్ణ, గణేష్‌తో పాటు కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు





## రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

**జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి చేతుల మీదుగా త్రివర్ణ పతాకావిష్కరణ**

**325 మహిళా సంఘాలకు రూ.31.38 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 26 (వార్త వేదిక సూర్య):**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి త్రివర్ణ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత దిశగా కీలక చర్యగా 325 మహిళా సంఘాలకు గాను మొత్తం రూ.31 కోట్ల 38 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను అంద జేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా కుటుంబం, సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి మార్గాల్లో ముందుకు రావాలని, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగిం చుకోవాలని సూచించారు.

గణతంత్ర దినోత్సవం ప్రజాస్వామ్య విలువలను గుర్తుచేసే పవిత్ర దినమని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ ఆత్మను కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, డీపీవో స్వాతి, ఇతర అధికారులు, సీఓలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జర్గమెట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పతకం ఆవిష్కరించిన టీపీసీసీ ఆర్గనైజ్ సెక్రటరీ పార్వతల రాజేందర్**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 26 (వార్త వేదిక సూర్య):**
దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జర్గ మెట్ గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఆర్గనైజ్ సెక్రటరీ పార్వతల రాజేందర్ త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులు, స్వేచ్ఛలను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి భారత పౌరుడిపై ఉందని తెలిపారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఎనలేని త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛాయుత భారతదేశంలో జీవిస్తున్నామని గుర్తు చేశారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ దేశభక్తి భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సదామన్ శంకర్, సాయి కిరణ్, శివ, దీప్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం

**- డాక్టర్ నిఖిల్ పిలుపు**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 26 (వార్త వేదిక సూర్య):** స్థానిక శివంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నిఖిల్ జాతీయ జెండాను ఆవిష్కరించి, రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు.



ఈ సందర్భంగా డాక్టర్ నిఖిల్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన దేశం మనదని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రూపొందించబడిన ఈ రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పిస్తుందని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న వారు రాజ్యాంగ విలువలను పాటిస్తూ, పేద ప్రజలకు నిబద్ధతతో వైద్య సేవలు అందించడమే మనం రాజ్యాంగానికి ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివంపల్లి యూపీహెచ్‌సీ సిబ్బంది, ఇతర ఆరోగ్య కార్యకర్తలు మరియు రోగులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 26 (వార్త వేదిక సూర్య):**
బాబుల్‌రెడ్డి నగర్ మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక గాంధీ సర్కిల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నడుచుకోవాలని, స్వచ్ఛమైన మరియు అభివృద్ధి చెందిన సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బాబుల్‌రెడ్డి



నగర్ అభివృద్ధిలో స్థానిక ప్రజల సహకారం ఎంతో ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జగన్, చేదం వెంకటరమణ గుప్తా, కే ఎస్ రెడ్డి, సురేష్, శ్రీరామ్, విజయ్ కుమార్ గుప్తా మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు

## శ్రీరామ కాలనీలో వైభవంగా గణతంత్ర దినోత్సవం

**పద్మశాలి పొదుపు సంఘం ఆధ్వర్యంలో వేడుకలు**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 26 (వార్త వేదిక సూర్య):** శ్రీరామ కాలనీలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘం ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు, కుల పెద్దలు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, సెల్యూట్ చేశారు. అనంతరం



జరిగిన సభలో పొదుపు సంఘం అధ్యక్షులు మసున రవికుమార్ ప్రసంగించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. సంఘం సభ్యులందరూ ఐక్యమత్యంతో మెలుగుతూ, ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గ సభ్యులు, పద్మశాలి కుల పెద్దలు మరియు పొదుపు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరస్పర శుభాకాంక్షలు తెలుపుకుంటూ, మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను జరిపారు.

## జాతీయ పతాకంతో ఘనంగా గణతంత్ర దినోత్సవ ర్యాలీ

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 26 (వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైలర్ దేవ్‌పల్లి బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో స్థానిక యువత, విద్యార్థులతో కలిసి 1000 మీటర్ల భారీ జాతీయ పతాకంతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ జాతీయ పతాక ర్యాలీ మైలర్‌దేవ్‌పల్లి, దుర్గా నగర్, బాబు రెడ్డి నగర్ ప్రాంతాల మీదుగా కొనసాగి దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతాలను మార్మోగించింది. ర్యాలీ





సందర్భంగా యువతలో దేశభక్తి భావాలను పెంపొందించేలా కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో కిరణ్, భాను, రాహుల్, రాజేష్ గౌడ్, మహేందర్, నితిన్, లోకేష్, అక్షిత్, రాజు, దీపక్, భరత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ఉత్తమ తహశీల్దార్‌గా రాములుకు ఉత్తమ అవార్డు

**గట్టుప్పల, జనవరి 26(వార్త వేదిక వేదిక):** గట్టుప్పల మండల తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాములు తన ఉద్యోగ బాధ్యతలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఉత్తమ అవార్డును అందుకున్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా పోలీసు అధికారి శరత్ చంద్ర పవార్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తమ అవార్డుపట్ల అదృష్టంగా భావించి జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారం, సహచర అధికారుల మద్దతుతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గట్టుప్పల, జనవరి 26(వార్త వేదిక వేదిక):** గట్టుప్పల మండల కేంద్రం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.తహశీల్దార్ కార్యాలయంలో రాములు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వసంత లక్ష్మి,




పోలీస్ కార్యాలయం వద్ద ఎస్సై సంజీవ రెడ్డి,పలు ప్రభుత్వ కార్యాలయల తో పాటు మండల పరిధిలో ఏడూ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ లు ప్రభుత్వ పాఠశాలల్లో మహనీయులు చిత్రపటాలకు నివాళులర్పించి జాతీయ జెండా ఎగురవేసి గితలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అమృత దేవి, డిప్యూటీ తహశీల్దార్ సుకన్య, ఏ ఎస్సై ఆంజయ్య,ఎంపీఓ సునీత, సెక్రెటరీ షఫి,రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, జనవరి 26(వార్త వేదిక వేదిక):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,చిరుమర్తి లింగయ్య, తదితరులు ఉన్నారు.

## చోక్ల మృతి బాధాకరం

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జనవరి 26(వార్త వేదిక వేదిక):** దేవరకొండ మండలం మంగలోనిబావి గ్రామ పంచాయతీ పరిధిలోని రెగ్గల తండాకు చెందిన చోక్ల మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం రెగ్గల తండాలో



చోక్ల మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చొక్ల మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. చోక్ల ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏటెల్లి పార్వతయ్య,రమావత్ తులసిరామ్, వడత్య బాలు తదితరులు పాల్గొన్నారు

## నాగోల్ సిఐ మక్బూల్ జానీకు ఉత్తమ అవార్డు

**సికింద్రాబాద్, జనవరి 26(వార్త వేదిక సూర్య):** గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మొహమ్మద్ మక్బూల్ జానీ కు 2025 – 2026 సంవత్సరము నందు ప్రతిభావంతమైన సేవలు ద్వారా విశిష్ట కృషిని గుర్తిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఐఎఎస్ చేతల మీదగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలియజేశారు.



# భారత రాజ్యాంగాన్ని-ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం....

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి**

**దేవరకొండ, జనవరి 26(వార్త వేదిక వేదిక):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి.. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అనంతరం వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,మండల కార్యవర్గ సభ్యులు జూలూరి వెంకట్రాములు,నీలా వెంకటయ్య,పట్టణ సహాయ కార్యదర్శులు జూలూరి



జ్యోతిబస్,తోటపల్లి నగేష్,పట్టణ ఏరియా శాఖ కార్యదర్శులు,సభ్యులు ఎండి మైనోద్దీన్ పగిల్లా బుచ్చయ్య,లింగంపల్లి వెంకటయ్య, అలామోని మల్లయ్య,కందుకూరి శ్రీను,ఏషామోని మల్లేష్,పర్వతం వేంకటాద్రి,భూషరాజు మహేష్,ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు



శివకుమార్,పట్టణ సమితి సభ్యులు రేణిగుంట శ్రీను,కొండోజు ఆనంద చారి,పుప్పాల గిరి,ఎండి వాహబ్,ఎం బ్రహ్మ చారి,మోహన్ బాబు,నవీన చారి,ఎస్ రామకృష్ణ,మైనొద్దీన్,రమేష్ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గట్టుప్పలలో ఘనంగా మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**వైభవంగా రథోత్సవ వేడుకలు**

**గట్టుప్పల, జనవరి 26(వార్త వేదిక వేదిక):** గట్టుప్పల మండల కేంద్రం లో శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థాన 48వ బ్రహ్మోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆదివారం కల్యాణ మహోత్సవం సోమవారం రథోత్సవం వేడుకలను బ్రహ్మ శ్రీ మాడ పాపయ్య శర్మ పురణమఠం విద్యాసాగర్ శివనందంసుధాకర్ వెంకటరమణ పవన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేరళ డప్పు కళాకారుల తో భజన నృత్యాలతో కోలాట ప్రదర్శన అంగరంగ వైభవంగా ఘనంగా రథోత్సవం ఊరేగింపు నిర్వహించారు.మార్కండేయ జాతర సందర్భంగా గ్రామస్థులు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షుడు అవ్వారి శ్రీనివాస్ గీత ,సర్పంచ్ నామని జగన్నాధం,మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం ,చేరుపల్లి బాస్కర్, జెల్లా షణ్ముకి ఇడం కైలాసం, చేరుపల్లి చంద్రమోలి,నామని వెంకటేశం,దోర్నాల నరేందర్, గడ్డం కృష్ణయ్య,కర్నాటి శ్రీనివాస్,దోర్నాల ఆంజయ్య



భరద్వాజ్,జెల్ల వెంకటేశం,నారని జగన్ ,పున్న ఆనంద్, గంజి కృష్ణయ్య,దేవస్థానం కార్యవర్గం భజనమండలి కార్యవర్గం,ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



## దేవరకొండలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**దేవరకొండ, జనవరి 26(వార్త వేదిక వేదిక):**

దేవరకొండ నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జాతీయ పథకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, రాజ్యాంగా నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లా డుతూ గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయునిలో దేశభక్తి, బాధ్యత భావనను మరింత బలపరిచే గొప్ప పర్వదినమని పేర్కొ న్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసు కుంటూ, విధులను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం, న్యాయం, అభివృద్ధి లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల వరకు




తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి గారు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘర్షణలో గాయపడిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, జనవరి 26(వార్త వేదిక వేదిక):** పీఏ పల్లి మండలం (వద్దిపట్ల) పడమటి తండా గ్రామంలో ఇరు వర్గాల మధ్య నిన్న రాత్రి చోటుచేసుకున్న ఘర్షణలో గాయపడి దేవరకొండ పట్టణంలోని సంజీవని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులు రామావత్ మున్నా, శ్రీరామ్, గణేష్, సాలి, మోయలను దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు నేడు పరామర్శించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు అడ్వకేట్ కృష్ణ జాంబవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నల్లగొండ,జనవరి 26(వార్త వేదిక వేదిక):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగ ఆత్మను పరిరక్షిస్తూ ప్రజల



భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే పోలీసు సిబ్బందికి, జిల్లా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ రమేష్ నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాము, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

- **జెండాను ఆవిష్కరించిన అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి.. హాజరైన జర్నలిస్టులు**

**నల్లగొండ,జనవరి 26(వార్త వేదిక వేదిక):** నల్లగొండ లోని రామగిరి లో గల ప్రెస్ క్లబ్లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. భారత




రాజ్యాంగం చాలా గొప్పదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా ఆయన జర్నలిస్టులకు జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి,సంయుక్త కార్యదర్శి ఎండి సయ్యద్, జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు సుధాకర్ , పేరం సుభాష్, ఉయ్యాల లింగయ్య , డిఎస్ యాదవ్ ,కారింగు శ్రీను, దోటి శ్రీనివాస్, మదన చారి, జాజాల కృష్ణ దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్ ఆర్కెపురం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, జనవరి 26(వార్త వేదిక సూర్య):** మండల ప్రజా పరిషత్ ఎంపిపిఎస్ ఆర్కెపురం ప్రభుత్వ పాఠశాలలోని సోమవారం స్థానిక పాఠశాల హెడ్ మాస్టర్ బి.కల్పన అధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.





అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్జీటీ సయ్యద్ రూహి మాట్లాడుతూ...రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వాలను గౌరవించాలని మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్జీటీ టి.వర్షా తదితరులు పాల్గొన్నారు.

## శేషమ్మ గూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ**

**నల్లగొండ,జనవరి 26(వార్త వేదిక వేదిక):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శేషమ్మ గూడెం ప్రాథమిక పాఠశాల లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణ తో అందరిని అలరించారు. ఈ సందర్భంగా గాలి నాగరాజు విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు, బొల్లెద్దు రేణుక స్టీల్ వాటర్ బాటిల్స్ ను,బొల్లెద్దు గురునాధం 10,000 పాఠశాల అభివృద్ధికి అందజేశారు. ఎఎ పి సి చైర్మన్ సావిత్రి భాయి పూలే ఫోటోను



బహుకరించారు. ఆటలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఉపాధ్యాయుని లు యాదమ్మ, కవిత, సునీత, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.






జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఎస్పీ ఆకాంక్ష యాదవ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న శ్రీనివాసు

# ఉత్తమ ఏఎస్ఐగా శ్రీనివాసు

**చౌటుప్పల్, జనవరి 26(వార్త వేదిక వేదిక):** గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని ఉత్తమ ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్ అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని భువనగిరిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఎస్పీ ఆకాంక్ష యాదవు చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పని చేస్తూ ట్రాఫిక్ సేవల్లో ఉత్తమ ప్రతిభ చూపించారు. గతంలో శ్రీనివాసు ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ నా విధి నిర్వహణ నా కర్తవ్యం గా భావించాను. ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా ప్రజలకు సేవలు అందిస్తూ విధి నిర్వహణ చేస్తాను. ౫. సుధీర్ రెడ్డి కానిస్టేబుల్ చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇతను కూడా ప్రశంస పత్రం తీసుకున్నాడు.





# చౌటుప్పల్ మున్సిపల్‌లో మోడీ గారి నాయకత్వానికి మద్దతుగా బిజెపిలో చేరికలు

## మసనం సంగీత శ్రీను మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు

**చౌటుప్పల్, జనవరి 26(వార్త వేదిక వేదిక):** చౌటుప్పల్ మున్సిపాలిటీ 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మసనం శ్రీనివాస్ సంగీత తమ అనుచరతో కలిసి బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి మరియు భేతి సుభాష్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ వ్యాప్తంగా అనేక పనులు కేంద్ర ప్రభుత్వం ద్వారానే జరిగాయని, సిసి రోడ్డు ఎల్ఈడి లైట్లు అదేవిధంగా అమృత్ స్కీం ద్వారా 20 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ప్రజల మంచినీటి సమస్యలు తీర్చడానికి మున్సిపాలిటీ అందించిందని తెలియజేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కేవలం భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా మసనం శ్రీనివాస్ సంగీత మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితులమై నిస్వార్థ సేవ చేస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీలో చేరామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు దూడల బిక్షం గౌడ్, రమణగోనీ శంకర్, బాతరాజు సత్యం, షాగ చంద్రశేఖర్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, కడారి కల్పన, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి,గోశిక పురుషోత్తం, తడక సురేఖ, మోషిక నీరజ, గోశిక ధనుంజయ, చింతకింది సంపత్ గౌడ్, కోడి అశోక్, ఏక్కలి దేవి సంతోష్, ఎర్ర మల సతీష్, తదితరులు పాల్గొన్నారు.




















# ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు





www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# అంకితమై శ్రమిస్తూ అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

- **సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడమే లక్ష్యం**
- **యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కనుల పండుగగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. జిల్లా కలెక్టర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనాలు స్వీకరించారు అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 26 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.

సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టరేట్ ఆవరణలో స్థానిక సంస్థల ,రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు డా.బి ఆర్ అంబేద్కర్ , మహాత్మా గాంధీ చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించి, జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై డీసీపీ అక్షాంక్ష్ యాదవ్ తో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎస్పీ అక్షాంష్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, డి.ఆర్.ఓ జయమ్మ ,ఆర్డీఓ లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తదుపరి జిల్లాల్లో అర్హులైన వికలాంగులకు బ్యాటరీ వెహికిల్స్, ల్యాప్ టాప్స్, వీల్ చైర్స్ అందజేశారు. 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుక లకు విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధు లకు, అధికారులకు, పాత్రికేయులకు మరియు విద్యార్థినీ, విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభివనీదనములు.

దేశమంతటా ఆనందోత్సాహాలతో గణతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకునే పర్వదినమిది. మన జాతీయ పతాకం రెపరెపలాడుతుంటే మనందరి హృదయాలు ఆనందంతో పరవశిస్తాయి. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ ను నిలుపుకునేందుకు, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి సారథ్యంలో వ్రాయబడిన భారత రాజ్యాంగము జనవరి 26, 1950 వ రోజున అమలులోకి వచ్చింది. ఇలాంటి పర్వదినాన దేశ స్వాతంత్ర్యము కోసము పోరాటము సాగించిన అమర వీరులకు, రాజ్యాంగ రూపకర్తలకు ఈ సందర్భముగా జోహారులు అర్పించుచున్నాను.

ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను.

## మహాలక్ష్మి పథకం:

మన జిల్లాలో ఇప్పటివరకు ఖీఅ బస్సులలో 1 కోటి 97 లక్షల మహిళా ప్రయాణికులకు 102 కోట్ల 79 లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించనైనది.

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికారత మరియు వంట గ్యాస్ సిలిండర్లను తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు ఒఖఉ సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 27 వెల 981 మందిని మహాలక్ష్మి పథకం క్రింద అర్హులుగా గుర్తించి, 5 లక్షల 56 వేల 172 సిలిండర్ల ను అందచేసి 17 కోట్ల రూపాయల సబ్సిడీ మొత్తమును వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది.

## గృహజ్యోతి పథకం:

గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 96 కోట్ల 96 లక్షల రూపాయల విలువ గల విద్యుత్‌ను 1 లక్ష 50 వేల 568 మంది వినియోగదారులకు మార్చ్ 2024 నుండి జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నది.

## వ్యవసాయ శాఖ, రైతు భరోసా:

రైతుభరోసా పథకం క్రింద ఎకరానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరనీలో 2 లక్షల 33 వేల 418 మంది రైతులకు 306 కోట్ల 46 లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడము జరిగింది.

## రైతు ఋణ మాఫీ:

రైతుల సంక్షేమమే ప్రధాన కర్తవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం భావించి, పంట ఋణ మాఫీ 2024 ప్రకారం మన జిల్లాలో పంట ఋణాలు తీసుకున్న 77 వేల 660 మంది రైతులకు 628 కోట్ల 72 లక్షల రూపాయలు ఋణ మాఫీ చేయడం జరిగింది.

## రైతు బీమా పథకం:

"రైతు బీమా పథకం ద్వారా మన జిల్లాలో 2025-26 సంవత్సరములో మరణించిన 186 మంది రైతుల కుటుంబాలకు 9 కోట్ల 30 లక్షల రూపాయలు వారి నామిని ఖాతాలలో జమ చేయడం జరిగింది.

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 21 విడుతలలో పెట్టుబడి సహాయ నిమిత్తము మొత్తం 462 కోట్ల 64 లక్షల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ద్వారా అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగినది.

## ఉద్యానవన శాఖ:

మన జిల్లాలో 25 వేల 203 ఎకరాలలో ఉద్యాన మరియు మల్బరీ పంటలు సాగులో ఉన్నవి. మన జిల్లాలో గత మూడేళ్ళలో 4 వేల 500 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగును చేపట్టడం జరిగింది. పంట కోతకు వచ్చిన 165 ఎకరాల నుండి 56 మెట్రిక్ టన్నుల గెలలు కోసి మిల్లులకు పంపడం జరిగింది. ఈ సంవత్సరములో 3 వేల 500 ఎకరాల కొత్త తోటల పెంచుట లక్ష్యానికి గాను ఇప్పటివరకు 570 ఎకరాలలో మొక్కలు నాటడం పూర్తి అయినది.

## ఇందిరమ్మ ఇండ్లు:

జిల్లాలోని 5 నియోజికవర్గాలలో 9 వేల 735 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా, అవి అన్నీ పూర్తి అయ్యే దిశలో ఉన్నవి. ఇప్పటివరకు లబ్దిదారులకు ఇండ్లకు నిర్మాణ దశను బట్టి 195 కోట్ల 10 లక్షల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేశాం.ఈ విషయనీలో రాష్ట్ర ప్రభుత్వనీ నుండి ప్రశంస అందుకోవడం జరిగింది.

## నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి:

జిల్లాలో ప్యాకేజీ-15 యొక్క ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలో 63 వేల 300 ఎకరములకు సాగు నీరు అందించుటకు ఉద్దేశించబడినవి. ఇప్పటివరకు ఈ ప్యాకేజీ-15 యొక్క పనులు 617 కోట్ల రూపాయల వ్యయంతో 79.88% పనులు పూర్తి అయినవి.ప్రధాన కాలువ లైనింగ్ తుది పనులు పురోగతిలో ఉన్నవి.ప్యాకేజీ-16 ప్రధాన కాలువ 36.169 ఎఎ నుండి 94 ఎఎ పొడవు మొత్తం 55.51 కి.మీ పనులు 1059 కోట్ల 75 లక్షల రూపాయలతో ఒప్పందం చేయుట జరిగింది. ఈ ప్యాకేజీ ద్వారా మన జిల్లాలోని యం.తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి, గుండాల, ఆలేర్, ఆత్మకూర్, వలిగొండ, చౌటుప్పల్ మరియు నారాయణపూర్ మండలాలకు సంభందిత డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ద్వారా 1 లక్ష 65 వేల 500 ఎకరములకు సాగు నీరు అందించుటకు ప్రతిపాదించబడినవి. ఇప్పటివరకు ఈ ప్యాకేజీ పనులు 671 కోట్ల రూపాయలతో వ్యయంతో 60% పనులు పూర్తి అయినవి.

## గంధమల్ల జలాశయం:

జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన గంధమల్ల జలాశయనీ నిర్మాణము కొరకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, గారు శంకుస్థాపన చేసినారు. ఇట్టి జలాశయ నిర్మాణము 1.41 ఎఓఅ ల నీటి సామర్థ్యంతో 358 కోట్ల 16 లక్షల రూపాయలతో ఒప్పందం చేయడం జరిగింది. ఇట్టి జలాశయనీ భూ సేకరణ పనులు పురోగతిలో ఉన్నవి.

ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆలేరు నియోజకవర్గంలో 56 వేల ఎకరాల ఆయకట్టు మరియు 50 చెరువులను నింపడానికి వీలవుతుంది. ఇప్పటివరకు 27 కోట్ల 53 లక్షల రూపాయలు పరిహారము చెల్లింపుకు నిధులు మంజూరైనవి.

## భునియాదిగాని, పిల్లాయిపల్లి మరియు ధర్మారెడ్డి కాలువలు:

భునియాదిగాని కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 195 కోట్ల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువ ద్వారా 14 వేల 575 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది మరియు చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. భూసేకరణ వివిధ దశలో ఉన్నది.







పిల్లాయిపల్లి కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 58 కోట్ల 30 లక్షల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువల యొక్క పనులు పురోగతిలో ఉన్నవి ఈ కాలువ ద్వారా 16 వేల 525 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది. మరియు సుమారు 84 చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది.

ధర్మారెడ్డి కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 84 కోట్ల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువల యొక్క పనులు పురోగతిలో ఉన్నవి ఈ కాలువ ద్వారా 12 వేల 661 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది మరియు 5 వేల 126 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది.

## జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 16 లక్షల 17 వేల పని దినాలు కల్పించి 71 కోట్ల 4 లక్షల రూపాయలు ఖర్చుచేయనైనది.

## చేయూత పథకం:

మన జిల్లాలో వృద్ధాప్య, వితంతు, వికలానీగుల, కల్లుగీత, చేనేత, ఒంటరి మహిళలు మరియు బీడి కార్మికులు మొత్తం 97 వేల 666 మంది లబ్దిదారులకు నెలకు 24 కోట్ల 70 లక్షల రూపాయల పెన్షన్ ను పంపిణి చేయడము జరుగుచున్నది.

## స్వయం సహాయక సంఘాలు:

ఈ ఆర్థిక సంవత్సరములో మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా ఋణాల పంపిణి కార్యక్రమం క్రింద 611 కోట్ల 17 లక్షల లక్ష్యం నిర్ణయినీచగా ఇప్పటివరకు 597 కోట్ల 44 లక్షల ఋణ సదుపాయం కల్పించనైనది.మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్త్రీ నిధి పథకం ద్వారా 475 స్వయం సహాయక సంఘాలకు 13 కోట్ల 38 లక్షల రూపాయలు మంజూరి చేయడము జరిగింది.

## పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా):

జిల్లాలోని (6) మున్సిపాలిటీలలోని బ్యాంకు లింకేజి ద్వారా ఈ సంవత్సరనీలో ఇప్పటి వరకు 845 స్వయం సహాయక సంఘాలకు 114 కోట్ల రూపాయలు మంజూరి చేయడము జరిగింది మరియు స్త్రీ నిధి పథకం ద్వారా 385 స్వయం సహాయక సంఘాలకు 24 కోట్ల 5 లక్షల రూపాయలు మంజూరి చేయడము జరిగింది.

## మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు:

ఈ ఆర్థిక సంవత్సరములో మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా ఋణాల పంపిణి కార్యక్రమం క్రింద మన జిల్లాలో ఇప్పటి వరకు 7 కోట్ల 75 లక్షల రూపాయలు వడ్డీ లేని ఋణాల చెక్కుల పంపిణి చేయడము జరిగింది.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి:

ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండి రేషన్ కార్డు కలిగిన అందరు మహిళలకు చీరల పంపిణి కార్యక్రమము జరుగుచున్నది. ఇందులో భాగంగా మన జిల్లాలో 2 లక్షల 3 వేల 394 చీరలు పంపిణి చేయడం జరుగుతుంది.

పౌర సరఫరాల శాఖ:

## నిరుపేదలకు సన్నబియ్యం:.

జిల్లాలో ప్రతి నెల 515 రేషన్ షాపుల ద్వారా అర్హత కలిగిన 2 లక్షల 48 వేల 757 కుటుంబాలకు 4 వేల 961 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణి చేయడం జరుగుచున్నది.

## నూతన రేషన్ కార్డుల మంజూరు:

జిల్లాలో నూతన రేషన్ కార్డుల మంజూరి ప్రక్రియ జరుగుచునీడగా, జనవరి 2025 నుండి నేటివరకు 34 వేల 39 నూతన కార్డులు మంజూరి చేయగా, 1 లక్షా 80 వేల 94 యూనిట్లు చేర్పులు చేయడనీ జరిగింది మరియు రేషన్ పంపిణి చేయటం జరుగుతుంది.

జిల్లాలో 2025-26 ఖరీఫ్ సాగుకు సంబంధించి 330 ధాన్యం







కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 19 వేల 426 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించి వారికీ 758 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలలో జమచేయడం జరిగింది. కాగా, సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ గా చెల్లించుచునీడగా, రబీ 2024-25 పంటకాలంలో 11 వేల 508 మెట్రిక్ టన్నుల , సన్నధాన్యం సేకరించటం జరిగింది.

## జిల్లా పంచాయితీ శాఖ:

తెలంగాణ ప్రభుత్వము నిర్వహించిన 2వ సాధారణ ఎన్నికల లో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రనీలోనే అగ్రగామిగా నిలిచింది. జిల్లా నందు 427 సర్పంచ్, ఉప సర్పంచ్ సభ్యులు మరియు 3 వేల 704 వార్డు సభ్యులు ఎన్నికైనారు.

2025-26 వరకు గ్రామపంచాయితీల పన్నుల డిమాండ్ 17 కొట్ల 26 లక్షల రూపాయలు మొత్తం కలెక్షన్ అయిన పన్నులు 8 కోట్ల 7 లక్షల 38 వేల రూపాయలు వసూలు చేయబడినవి.

## సంక్షేమ వసతి గృహాలు:

ప్రభుత్వ వసతి గృహాలలో నివశిస్తున్న బాల బాలికలకు డైట్ ఛార్జీలు 40 % మరియు కాస్మోటిక్ ఛార్జీలు 200 % పెంచడం జరిగింది. జిల్లాలో 95 ప్రభుత్వ వసతి గృహాలలో జిల్లా స్థాయి అధికారులు దత్తత తీసుకోని ప్రతి నెల వసతి గృహాలలో వినూత్నముగా నిద్ర చేయడం మరియు వసతి గృహాలలో సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుంది. ప్రతి ప్రభుత్వ వసతి గృహాలకు కామన్ మెనూ విధానమును పాటించడం జరుగుతుంది.

## షెడ్యూల్డు కులముల అభివృద్ధి:

జిల్లాలోని 18 వసతి గృహములలో 1 వేయి 124 మంది విద్యార్థులకు, అలాగే 2 కళాశాల వసతి గృహాలలో 256 మందికి ప్రవేశం కల్పించడం జరిగినది.పోస్టు మెట్రిక్ మరియు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనముల ద్వారా 2025-26 సంవత్సరనీలో 3 వేల 169 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 3 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరి చేయనైనది.బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా 2025-26 సంవత్సరనీలో ప్రవేశాల కొరకు 68 లక్ష 92 వేల రూపాయలు 103 మంది విద్యార్థులకు ఖర్చు చేయడం జరిగింది.

## గిరిజన సంక్షేమము :

జిల్లాలో 8 గిరిజన వసతి గృహాలలో 694 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ క్రింద 1 వేయి 292 విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 93 లక్షల 94 వేల రూపాయలు వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయడము జరిగినది. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి క్రింద నలుగురు గిరిజన విద్యార్దులకు 80 లక్షల రూపాయలు మంజూరీ చేయనైనది.

## వెనుకబడిన తరగతుల అభివృద్ధి:

జిల్లాలో ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ 18 వసతి గృహములలో 1 వేయి 93 మంది విద్యార్థులకు వసతి కల్పినీచుచున్నాము. 2025-26 సంవత్సరనీలో వసతి గృహాల నిర్వహణకు 1 కోటి 2 లక్షల 67 వేల రూపాయల నిధులు ఖర్చు చేయడం జరిగినది.

కళాశాల విద్యార్థులకు ఉపకారవేతనము క్రింద 2025-26 సంవత్సరమునకు 18 కోట్ల 54 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాగా 3 వేల 623 మంది విద్యార్థులకు 1 కోటి 88 లక్షల రూపాయలు నిధులు ఖర్చు చేయడం జరిగినది.

విదేశాలలో ఉన్నత విద్య చదువుకొనుటకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మహాత్మ జ్యోతిభాపూలే బి.సి ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా 20 లక్షల రూపాయల అందచేయడం జరుగుతుంది.

## మైనారిటీల సంక్షేమ శాఖ:

జిల్లాలో 03 మైనారిటీ గురుకుల మరియు జూనియర్ కళాశాలలో 1070 మంది విద్యార్థులకు విద్యాబోధన జరుగుచున్నది.

ఈ సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ ద్వారా 960 మంది మైనారిటీ విద్యార్థులకు 3 కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు చేయడము జరిగినది.

మన జిల్లాలో క్రిస్మస్ పండుగ 2025 సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ద్వారా 4 లక్షల రూపాయలతో పేద క్రైస్తవ కుటుంబాలకు విందు ఏర్పాటు చేయడము జరిగినది.

మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ:

జిల్లాలో సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా 4 ప్రాజెక్టుల పరిధిలో 901 అంగన్ వాడీ కేంద్రాలు పనిచేయుచున్నవి.

ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 3 వేల 188 మంది బాలింతలకు, 4 వేల 842 మంది గర్భవతులకు మరియు 20 వేల 825 మందికి 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పోషక ఆహారం అందిస్తున్నాము.

వికలానీగులకు ఎకనామికల్ రిహబిటేషన్ అవార్డు 17 మందికి మంజూరి చేయనున్నాము.

## విద్యా శాఖ:

శ్రీమతి సావిత్రిభాయిపూలే జయంతి తేది జనవరి 3, 2026 సందర్భంగా జిల్లాలోని మొదటిసారిగా 17 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయుల యొక్క సేవలు గుర్తించి సత్కరించడం జరిగినది.

జిల్లాలో 10 వ తరగతి చదువుచున్న విద్యార్థులకు సబ్జెక్టు వారీగా అభ్యాస దీపికలు అందచేయుట, ఉదయం మరియు సాయంత్రం అదనంగా ఒక గంట చొప్పున ప్రత్యేక తరగతులు నిర్వహించడం, మోడల్ పరీక్షలు పెట్టి వెనకబడిన విద్యార్థులను గుర్తించడం జరిగినది. 1200 మంది చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి, గ్రామనీలోని విద్యావంతులైన వారితో ఇట్టి విద్యార్థులను జతపరిచి, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా వారికి ప్రత్యేక సూచనలు ఇవ్వడం ఈ విద్యాసంవత్సరము నుండి ప్రారంభించడం జరిగింది

## ఇంటర్మీడియట్ విద్య:

జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 14 సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలు, 2 మైనారిటీ జూనియర్ కళాశాలలు, 9 మహాత్మా జ్యోతిరావుపులే కళాశాలలు, 8 ఐఈఎం, 7 ఆదర్శ కళాశాలలు మరియు 20 ప్రైవేటు కళాశాలలు ఉన్నవి. ఈ విద్యా సంవత్సరము ఫిబ్రవరి ఒకటవ తేది నుండి ప్రయోగ పరీక్షలు మరియు ఫిబ్రవరి 25 నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉత్తమ ఫలితాల సాధనకై నిత్యం సమీక్షలు నిర్వహించడం జరిగింది.

## వైద్య మరియు ఆరోగ్య శాఖ:

ఆరోగ్య మహిళా క్లినిక్స్ ద్వారా 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు 2025 సంవత్సరనీలో 21 వేల 348 మందికి సేవలు అందించబడినవి.

పాఠశాల ఆరోగ్య కార్యక్రమము ద్వార హాస్టల్ విద్యార్థులకు ప్రతి నెల మెడికల్ క్యాంపులు నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు నిర్వహించి, మందులు ఇవ్వడం మరియు అవసరమైన వారికీ రక్త పరీక్షలు చేయడం జరిగింది.

## రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం:

"రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం" ద్వారా బీ.పి.ఎల్ కుటుంబాలకు మెరుగైన కార్పొరేట్ ఆరోగ్య బీమా సహాయాన్ని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెనీచడం జరిగింది. ఈ పథకం లో 1 వేయి 672 వ్యాధులకు ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల ద్వారా చికిత్సలు మరియు శస్త్ర చికిత్సలు అందచేయడం జరుగుతుంది.

మన జిల్లాలో గడిచిన ఏడాది కాలంలో 15 వేల 105 మందికి శస్త్ర చికిత్సలకు 45 కోట్ల 90 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

## గ్రామీణ నీటి సరఫరా శాఖ:

త్రాగు నీటి ఎద్దడి నివారణ కొరకు జిల్లాలో అన్ని నియోజకవర్గల శాసనసభ్యులు తమ ప్రత్యేక నిధుల(రాఆఈ) నుండి 3 కోట్ల 29 లక్షల రూపాయల నిధులు మరియు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్(ఆఓఈు) నుండి 1 కోటి 41 లక్షల రూపాయల నిధులు కేటాయించారు.

## అటవీ శాఖ:

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 20 లక్షల 53 వేల మొక్కలు నాటుట లక్ష్యము కాగా 20 లక్షల 71 వేల మొక్కలు వివిధ శాఖల ద్వారా జిల్లా వ్యాప్తనీగా నాటడమైనది మరియు 53 అటవీ బ్లాకులు ఉండగా ఇందులో 16 అటవీ బ్లాకులు ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్బన్ లనీగ్ స్పేస్ అభివృద్ధి చేసి ప్రజల సందర్శనార్థం ప్రారంబించుట జరిగినది.

## పశుసంవర్ధక శాఖ:

ఈ ఆర్థిక సంవత్సరములో కేంద్ర ప్రభుత్వ మినీ కిట్ పథకం ద్వారా 75 % సబ్సిడీ పై 4 లక్షల 98 వేల రూపాయలతో 6.75 టన్నుల పశు గ్రాస విత్తనములు రైతులకు సరఫరా చేయడం జరిగింది.

ఆలేర్ మరియు భువనగిరి నియోజకవర్గ పరిధిలో రెండు సంచార పశు వైద్య శాలలు 1962 టోల్ ఫ్రీ నెంబర్ తో నిరంతరంగా రైతులకు ఇంటి ముంగిట సేవలు అందిస్తున్నాయి.

## మత్స్య శాఖ:

జిల్లానందు 161 పెద్ద చెరువులు 469 చిన్న చెరువులు మరియు మూసి నది పరివాహక ప్రాంతంలో 20 చెరువులు కలవు. జిల్లాలో 178 మత్స్య పారిశ్రామిక సంఘాలు మరియు 12 మహిళా మత్స్య పారిశ్రామిక సంఘాల ద్వారా సుమారు 11 వేల 654 మత్స్యకారులు ఉన్నారు. 2025-26 సంవత్సరములో మత్స్య శాఖ ద్వారా 2 కోట్ల 80 లక్షల చేపపిల్లలను 630 చెరువులలో వదలడం జరిగినీది.

## చేనేత మరియు జౌళి శాఖ:

తెలంగాణ ప్రభుత్వనీ 2025-26 మరియు 2026-27 సంవత్సరములలో చేనేత మరియు అనుబంధ కార్మికుల కోసం " నేతన్నకు పొదుపు" పథకాన్ని ఏప్రిల్ 2025 నుండి అమలు చేసింది. ఈ పథకం ద్వారా 10 వేల 790 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు నమోదు చేసుకోగా 4 కోట్ల 34 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది. నేతన్నకు భీమా పథకములో అర్హులైన 10 వేల 686 మంది చేనేత కార్మికులను చేర్చడం జరిగింది. వివిధ కారణాలతో మరణించిన 159 మంది నేత కార్మిక కుటుంబాలకు 7 కోట్ల 95 లక్షల రూపాయలు నామినీలకు ఖాతాలలో జమ చేయడము జరిగింది.

## పరిశ్రమలు:

టీఎస్ ఐ పాస్ ద్వారా జిల్లా అవతరణ నుండి ఇప్పటివరకు 7 వేల 808 కోట్ల రూపాయల పెట్టుబడితో 1 వేయి 254 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడమైనది. ఈ పరిశ్రమ ద్వారా 44 వేల 641 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది.

టి- ప్రైడ్ పథకం ద్వారా జిల్లా అవతరణ నుండి ఇప్పటివరకు 990 మంది షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్డ్ తెగల మరియు దివ్యాంగులకు 26 కోట్ల 53 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరి చేయనైనది.

పీఎం ఈజిపి పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరములో 178 దరఖాస్తులకు 6 కోట్ల 88 లక్షల రూపాయలు బ్యాంకుల ద్వారా మంజూరి చేయడం జరిగింది.

ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదానీ. ఆ దిశలో మనమనీదరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రం లో యాదాద్రి భువనగిరి జిల్లా ను అగ్రగామి గా నిలుపుదాం అని కలెక్టర్ పిలుపునిచ్చారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**